మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

గురువారం THURSDAY 16.11.2023

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

NAMASTE TELANGANA

www.ntnews.com /ntdailyonline

హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 14+14+16/12 Pages: 14 +14+16/12

సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 161 ‖ వెల (Price) రూ.6.50


గురువారం, సూర్యోదయం: 6-21, సూర్యాస్తమయం: 5-40. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం శరద్ రుతువు కార్తిక మాసం శుక్ల పక్షం తిథి: తదియ పగలు 12-35 వరకు. నక్షత్రం: మూల రాత్రి 2-16. వర్జ్యం: రాత్రి 12-44 నుంచి రాత్రి 2-17 వరకు. రాహుకాలం: పగలు 1-25 నుంచి పగలు 2-49 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 10-07 నుంచి ఉదయం 10-52 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-38 నుంచి పగలు 3-23 వరకు. అమృతకాలం: రాత్రి 8-04 నుంచి రాత్రి 9-37 వరకు. రవి వృశ్చిక సంక్రమణం రాత్రి 1-18.








## షమీ ఫైనల్ కోహ్లి రికార్డ్



# ఫైనల్‌లో భారత్

### వన్డేల్లో సచిన్ టెండూల్కర్ ఫీట్ బద్దలు
### 50 సెంచరీలతో విరాట్ అరుదైన ఘనత
### ఏడు వికెట్లతో షమీ వీరవిహారం
### శ్రేయస్ అయ్యర్ ధనాధన్ సెంచరీ

అద్భుతం ఆవిష్కృతమైంది! కోట్లాది భారతీయుల ఆశలను తమ భుజస్కంధాలపై మోసుకుంటూ భారత క్రికెట్ జట్టు ప్రతిష్ఠాత్మక ప్రపంచకప్‌లో ఫైనల్లోకి ప్రవేశించింది. చరిత్రాత్మక వాంఖడే స్టేడియం వేదికగా న్యూజిలాండ్‌తో బుధవారం జరిగిన సెమీఫైనల్ పోరులో టీమ్‌ఇండియా 70 పరుగుల తేడాతో విజయదుందుభి మోగించింది. విరాట్ కోహ్లీ (113 బంతుల్లో 117, 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) అద్భుత సెంచరీకి తోడు శ్రేయస్ అయ్యర్ (70 బంతుల్లో 105, 4 ఫోర్లు, 8 సిక్స్‌లు) ధనాధన్ ఇన్నింగ్స్‌తో భారత్ 397/4 పరుగుల భారీ స్కోరు చేసింది. తన ఆరాధ్య క్రికెటర్ సచిన్ టెండూల్కర్ (49) సెంచరీల రికార్డును అధిగమిస్తూ వాంఖడేలో విరాట్ సింహనాదం చేశాడు. కివీస్ బౌలర్లను చీల్చిచెండాడుతూ వన్డేల్లో 50వ సెంచరీని తన పేరిట లిఖించుకుని 'కింగ్ ఆఫ్ క్రికెట్' అని చేతల్లో చూపించాడు. ఈ క్రమంలో ప్రపంచకప్‌లో అత్యధిక పరుగుల (711) రికార్డుతో టాప్‌గేర్‌లో దూసుకెళ్తున్నాడు. భారీ లక్ష్యఛేదనలో మహమ్మద్ షమీ (7/57) బౌలింగ్ విజృంభణతో కివీస్ 48.5 ఓవర్లలో 327 పరుగులకు ఆలౌటైంది. మిచెల్(134) ఒంటరి పోరాటం జట్టును గెలిపించలేకపోయింది. ఓవరాల్‌గా మెగాటోర్నీలో నాలుగోసారి టైటిల్ పోరుకు అర్హత సాధించిన భారత్ ముచ్చటగా మూడోసారి కప్‌ను ముద్దాడేందుకు మరో అడుగుదూరంలో ఉంది.

- వివరాలు 'ఆట'లో

# అరచేతిని అడ్డంపెట్టి రైతుబంధు ఆపేసారు

## యాసంగి సాయానికి మోకాలడ్డిన కాంగ్రెస్

- కాంగ్రెస్ లేఖతో రైతన్నకు ఆగిన సాయం, రుణమాఫీ
- ఆర్టీసీ ఉద్యోగుల అపాయింటెడ్ డేట్, డీఏల విడుదలకూ బ్రేక్
- ఈసీ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలిచ్చిన తెలంగాణ సర్కారు
- అయినా ఎలక్షన్ కమిషన్ నుంచి అందని సానుకూల ఆదేశాలు
- మరోవైపు పీఎం కిసాన్ సమ్మాన్, డీఏ విడుదల చేసిన కేంద్రం
- ఓట్ల వేటలో రైతుల ప్రయోజనాలకు అడ్డుపడ్డ కాంగ్రెస్ నేతలు

ఆదినుంచీ రైతువిరోధిగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ అన్నంత పనీ చేసింది. ఇప్పటికే 3 గంటల కరెంటే చాలు అని చెప్తున్న హస్తం పార్టీ అన్నదాతలకు రైతుబంధు, రుణమాఫీ అందకుండా అడ్డుపడింది. రైతుబంధు ఆపాలని ఆ పార్టీ రాసిన లేఖను పరిగణనలోకి తీసుకొన్న ఈసీ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. దీనిపై రాష్ట్ర సర్కారు సమాధానాలు ఇచ్చినా ఈసీ నుంచి సానుకూల ఆదేశాలు రాలేదు. మరోవైపు కాంగ్రెస్‌కు వత్తాసు పలుకుతూ కేంద్ర సర్కారు పీఎం కిసాన్ సమ్మాన్, డీఏ విడుదల చేసింది. కాగా, ఓట్లవేటలో తమ ప్రయోజనాలకు అడ్డుపడ్డ కాంగ్రెస్‌పై అన్నదాతలు మండిపడుతున్నారు. › 7

• కదంతొక్కిన కోనరావుపేట.. జోష్ నింపిన కేటీఆర్



రాజన్నసిరిసిల్ల జిల్లా కోనరావుపేట రోడ్‌షోకు తరలివచ్చిన అశేష జనవాహినికి అభివాదం చేస్తున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో వేములవాడ బీఆర్‌ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు › 4

# కాంగ్రెస్‌కు ఓటేస్తే రైతుబంద్!

### ఆ పార్టీని నమ్మితే ధరణి బంగాళాఖాతంలోకి..

### మన రైతన్నలు అరేబియా సముద్రంలోకే: కేసీఆర్



- బాబ్రీ మసీదు ఘటనకు బాధ్యులెవరు?
- కర్ఫ్యూలు.. బాంబు పేలుళ్లు.. విభజన రాజకీయాలకు కేరాఫ్ కాంగ్రెస్సే
- నాటినుంచీ తెలంగాణకు శత్రువు 'హస్త'మే
- విద్యార్థుల ప్రాణాలుపోతేగాని రాష్ట్రమియ్యలే
- కాంగ్రెస్ ముంచితే.. బీజేపీ పగబట్టింది
- నిధుల్లో కోతపెడుతూ బీజేపీ తీరని ద్రోహం
- తెలంగాణకు ఆ రెండు పార్టీలు పనికిరావు
- రైతు బతకాలంటే మళ్లీ బీఆరెస్సే రావాలి
- జిందగీ అంతా కేసీఆరే కొట్లాడాల్నా?
- అన్నదాతలు కాంగ్రెస్‌ను మట్టికరిపించాలి
- బోధన్, నిజామాబాద్, ఎల్లారెడ్డి, మెదక్ సభల్లో బీఆర్‌ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ › 2

నాటి నుంచి నేటి దాకా తెలంగాణకు దుర్మార్గమైన కాంగ్రెస్సే శత్రువు. ఉన్న తెలంగాణను ఊడగొట్టి జబర్దస్తీగా ఆంధ్రలో కలిపింది కాంగ్రెస్సే. 1969 తొలిదశ ఉద్యమంలో 400 మందిని కాల్చేశారు. 2004లో పొత్తు పెట్టుకుంటామని వచ్చారు. 2004లో గెలిస్తే 2005లో 2006లోనైనా తెలంగాణ ఇవ్వలేదు. 15 ఏండ్లు ఏడిపించారు. మోసం చేసే ప్రయత్నం చేశారు. తెలంగాణ ప్రజలంతా పులుల్లా కొట్లాడటంతో విధిలేని పరిస్థితుల్లో తెలంగాణ ఇచ్చారు. నేను 24 ఏండ్ల నుంచి కొట్లాడుతున్నా. జిందగీ అంతా కేసీఆరే కొట్లాడాల్నా? ఇక నుంచి రైతులు కొట్లాడి కాంగ్రెస్‌ను మట్టి కరిపించాలి. కాంగ్రెస్‌కు ఓటేస్తే మన వేలితో మన కంటినే పొడుచుకున్నట్టవుతుంది.

–సీఎం కేసీఆర్

# దళిత ప్రగతి బంధు

### ఒక్క పథకంతో బహుముఖ ప్రయోజనాలు
### సామాజిక, ఆర్థిక రంగాల్లో విప్లవాత్మక మార్పులు
### గతంకంటే 57 శాతం పెరిగిన ఆదాయం

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న దళితబంధు పథకంతో దళితజాతి ప్రగతి పథంలో దూసుకుపోతున్నది. ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యానికి, ఆశయాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పథకం అమలవుతున్నది. దళితుల ఆర్థిక, సామాజిక జీవనంలో పెను మార్పులను తీసుకొస్తున్నది. ఈ పథకం దళితులతోపాటు ఇతరులకు కూడా ఉపాధి కల్పిస్తున్నదని సెంటర్ ఫర్ ఎకనమిక్ సోషల్ స్టడీస్ (సెస్) నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. బ్యాంకు లింకేజీ లేకుండా, వందశాతం గ్రాంటుగా అర్హత గల ప్రతి దళిత కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని అందించడమే లక్ష్యం కాగా 2021 ఆగస్టు 4న వాసాలమర్రి గ్రామంలో, అటు తరువాత కరీంనగర్ జిల్లాలోని హుజూరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఈ పథకాన్ని సీఎం కేసీఆర్ స్వయంగా ప్రారంభించారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో మొత్తంగా 18,025 కుటుంబాలను గుర్తించి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేశారు. లబ్ధిదారులందరూ వివిధ యూనిట్లను ఏర్పాటు చేసుకొని జీవనోపాధి పొందుతున్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో పథకం అమలు తీరు, ప్రభావాన్ని తెలుసుకొనేందుకు సెస్ ఇటీవల సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో పలు ఆసక్తికర › 5వ పేజీలో



- ఒక్కో యూనిట్‌తో సగటున 1.18 మందికి ఉపాధి
- వ్యవసాయ అనుబంధ రంగాలతో 1.29 మందికి
- ఒక్కో యూనిట్ నికర ఆదాయం 1.41లక్షలు
- కుటుంబానికి రూ.1.28 లక్షల నికర ఆదాయం
- అదనంగా 4,372 మందికి ఉపాధి..
- ఒక్కొక్కరి సగటు వేతనం రూ.23,656

- దళితబంధు పథకం ప్రభావంపై సెస్ సర్వే
- 807 మంది లబ్ధిదారుల అభిప్రాయాల సేకరణ
- అన్ని యూనిట్ల వార్షిక టర్నోవర్ 867.60 కోట్లు
- స్థానిక అవసరాల మేరకే 72 శాతం యూనిట్లు

# కర్ణాటకలో అన్నదాత ఆత్మఘోష

- సగటున నెలకు 50 మంది రైతుల బలవన్మరణాలు
- కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే 300 మంది సూసైడ్
- ఒకవైపు కరెంట్ కోతలు, మరోవైపు తీవ్రమైన కరువు
- కనీసం 2 గంటలు కూడా కరెంట్ ఇవ్వని కాంగ్రెస్
- 5,100 హెక్టార్ల పంట నష్టం.. విలువ 33,700 కోట్లు
- కండ్లముందే పంట ఎండటంతో రైతన్న మనస్తాపం

(స్పెషల్ టాస్క్ బ్యూరో)

హైదరాబాద్, నవంబర్ 15 (నమస్తే తెలంగాణ): కర్ణాటక పరిస్థితి పెనం లోంచి పొయ్యిలో పడ్డట్టు అయింది. గత బీజేపీ ప్రభుత్వ అసమర్థత, అవినీతికి విసిగివేసారిన కన్నడ ప్రజలు కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే పరిస్థితి మరింత దిగజారింది. ముఖ్యంగా వ్యవసాయ రంగం ఈ ఆరు నెలల్లో కుదేలైంది. సాగుకు నిరంతర విద్యుత్తు ఇస్తామని › 7వ పేజీలో





